వసతి గృహంలో పేరెంట్స్ మీటింగ్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహంలో గురువారం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏటీడీవో యాదమ్మ హెచ్ డబ్ల్యువో సనాతన బాలస్వామి హాజరై మాట్లాడుతూ.. పదోతరగతి విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఇష్టంతో చదవి, చదివిన ప్రతి విషయాన్ని మళ్లీ మళ్లీ మననం చేసుకోవాలని తద్వారా టెన్ బై టెన్ మార్కులు సాధించవచ్చని అన్నారు. ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు దుప్పట్లు, చెద్దర్లు, కాస్మోటిక్, ప్యాడ్లు, కంపాస్ బాక్సులు, పెన్నులు, పెన్సిల్లు, నోట్ పుస్తకాలు, చెప్పులు, నైట్ డ్రెస్సులు, రెండు జతల యూనిఫామ్స్ తదితర వస్తువులను అందిస్తుందన్నారు. ఏటీడీవో మాట్లాడు తూ.. విద్యార్థులు పరీక్ష సమయానికి సిలబస్ పూర్తి చేయాలని తద్వారా మంచి మార్కులు సాధించొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పేరెంట్స్ పాల్గొన్నారు.



నవతెలంగాణ మహబూబ్‌నగర్
1
శుక్రవారం 10 మార్చి 2023

ప్రారంభమైన హరిహర జ్ఞాన క్షేత్ర ఆలయం..

నవతెలంగాణ - ఊరుకొండ

మండల పరిధిలోని ఊరుకోండపేటలో చిత్తనూరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ హరిహర జ్ఞాన క్షేత్ర దేవాలయం గురువారం అర్చకుల మంత్రో చ్చరణల మధ్య అంగరంగ వైభవంగా ప్రారం భోత్సవం నిర్వహించారు. కార్యక్రములలో గ్రామ సర్పంచ్ అనితనాగోజి ఎంపీటీసీ ఈశ్వరమ్మ, చిత్తలూరి వంశస్థులు, కుటుంబ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ మాపియా చేతిలో..
తూర్పు గుట్ట మాయం

- అమ్మపల్లి కురుమూర్తి ఏడుగుట్టలలో ఒకటి మైనింగ్‌కు లీజు
- ట్రాక్టర్లతో బ్లాస్టింగ్ మాని బోర్లువేసి విధ్వంసం
- 250 మంది రైతులకు నష్టం • మైనింగ్ రద్దు చేయాలని నిరసనలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కొండలు మంచులా కరిగిపోతున్నాయి. గుట్టలు నామరూపాలు లేకుండా మాపియా చేతిలో మాయం అవుతున్నాయి. కొందరు స్వార్థ పరులు అధికారుల అండదండలతో వాల్టా చట్టాలకు తూట్లు పొడుస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో చారిత్రాత్మక ప్రదేశాలు సైతం కనుమరుగు చేస్తున్నారు. మొన్న వట్టెం, రామగిరి గుట్టలను ధ్వంసం చేసిన మైనింగ్ మాఫియా ఇప్పుడు తెలంగాణలోనే పేరుగాంచిన కురుమూర్తి రాయ తుర్పుగుట్టపై కన్నుబడింది. గుట్టను లీజుకు తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేయడంతో సమీప ప్రజలు ప్రజాసంఘాల వారు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. తెలంగాణలో కురుమూర్తి రాయ దేవాలయం పేరు విననివారు ఉండరు. మహబూబ్‌నగర్ జిల్లా సీసీకుంట మండలం అమ్మపూర్ గ్రామపరిధిలో ఉండే ఈ ఆలయం ఏడు గుట్టల మధ్యన ఉంటుంది. తూర్పు గుట్టలని పిలువబడే ఆలయం పేదల తిరుపతి అనే పేరు ఉంది. తెలంగాణలో పేరు గాంచిన కురుమూర్తి దేవాలయం నామరూపాలు లేకుండా చేసే కుట్రలు చేస్తున్నారు. ఏడు కొండల్లో ప్రధాన కొండ తుర్పు కొండ అని పిలుస్తారు. ఈ కొండపై మైనింగ్ మాపియా కన్నుబడింది. ఏడాది కింద లీజుకు తీసుకొని కొండను ధ్వంసం చేయడమేగాక ఈ ప్రాంత పంటపొలాలపై రాతి పొడి పడి పంటలు నష్టపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లీజును రద్దు చేసి తమ పంటపొలాలను కాపాడాలని వారు కోరుతున్నారు. మైనింగ్ మాఫియాకు చెందిన భానుప్రసాద్ ఏడాది క్రితం కురుమూర్తి రాయ గుట్టను మైనింగ్ చేయడానికి లీజుకు తీసుకున్నారు. సర్వే నెంబరు 89లో నాలుగు ఎకరాలలో మైనింగ్ చేస్తున్నారు. ముఖ్యంగా వంద ఏళ్ల క్రితం నుంచి సాగు చేసుకుంటున్న భూములు మైనింగ్‌తో పంటలు పండటం లేదు. పత్తి, మొక్క, ఆముదం, వరి పంటలపై కంకర డస్ట్ పేరుకపోయి తీవ్ర నష్టం కల్గిస్తోంది. ముఖ్యంగా పంటపొలాల నుంచి రైతుల అనుమతులు లేకండానే రోడ్డును వేశారు. రోడ్డును వేయడం వల్ల పంటలకు యోగ్యంగా లేకుండా పోయాయి. ఇక్కడ ట్రాక్టర్ల ద్వారా చిన్న గుంతలు తీసి బ్లాస్టింగ్ చేయడానికి అనుమతులు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బోరు బావుల ద్వారా డ్రిల్ చేసి వంద పీట్ల లోతులో బ్లాస్టింగ్ చేస్తున్నారు. దీంతో రైతుల బోరుబావులు డ్రై అవుతున్నాయి. మోటార్లు పెడితే ఇసుక వస్తోంది. రెండు కిలోమీటర్ల వరకు భూమిలో నీరు లేకుండాపోయింది. అయితే సాగు నీటికోసం కాల్వ వస్తోందని చెప్పి రైతుల నుంచి భూములు లాక్కున్నారు. సాగు భూములను నష్టం కలిగించే తూర్పుగుట్ట లీజును రద్దు చేయాలని పలు పార్టీలు ప్రజాసంఘాలు కోరుతున్నాయి.



పొలం ఉన్నా... లేనట్లే

మాకు ఐదు ఎకరాల సాగు భూమి ఉంది. మాతాత గారినుండి సాగు భూమిని నమ్ముకొని బతుకుతున్నాం. ఇప్పుడు తూర్పుగుట్టను లీజుకు ఇవ్వడం ద్వారా తమ పంట పొలాలు నాషనమవుతున్నాయి. కంకర దుమ్ముతో పంటలు సాగు అయినా దిగుబడి రావడం లేదు.

-దయ్యాల కురుమూర్తి, అమ్మపల్లి, కురుమూర్తి మండలం

తమ పంటపొలాల్లో దారిని మూసేయండి



తమ పొలంలో తెలియకుండానే దారివేశారు. తమకు సాగునీరు వస్తుందని చెప్పిమోసం చేశారు. సాగునీరు ఏమో గాని ఉన్న భూములన్నీ బీళ్లుగా మారుతున్నాయి. బోరు బావులు ఎండుతున్నాయి. పంటపొలాలగుండా దౌర్జన్యంగా వేసినరోడ్డును వెంటనే మూసేయాలి.

-కొంచెం శ్రీనివాసులు, అమ్మపల్లి, సీసీ కుంట

క్వారీలను సీజ్ చేయాలి



రైతులకు నష్టం జరిగే క్వారీలను వెంటనే తొలగించాలి. ముఖ్యంగా నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ మాఫియా వ్యవహరిస్తుంటే మైనింగ్, రెవెన్యూ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. అక్రమంగా వేసే బ్లాస్టింగ్‌తో పంటపొలాలు దెబ్బతింటున్నాయి. వందల ఎళ్ల నుంచి సాగు చేసుకుంటున్న రైతులకు పంట నష్టం జరిగితే చూస్తూ... ఊరుకోం. ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం.

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, కడియాల మోహన్, మహబూబ్‌నగర్

చీరల పంపిణీ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహిళా దినోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా ట్రెస్సా కలెక్టరేట్ విభాగం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆయా విభాగాల మహిళా అధిపతులు, నాలుగో తరగతి మహిళా సిబ్బందిని చీరలతో సత్కరించారు. గురువారం జరిగిన కార్యక్రమానికి కలెక్టర్ రవి నాయక్ మాట్లాడుతూ.. సంతోషకరమని అన్నారు. ట్రెసా జిల్లా అధ్యక్ష్యుడు చెన్నకిష్టన్న సౌజన్యంతో గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ కార్యాలయం ట్రెసా విభాగం అధ్యక్షురాలు జి. సువర్ణ, సెక్రటరీ మాధవి ఆధ్వర్యంలో మహిళాఉద్యోగులు, నాలుగో తరగతి సిబ్బందికి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, నాల్గోతరగతి ఉద్యోగుల అధ్యక్షుడు నరేందర్ ఉన్నారు.

అంధత్య నివారణకోసమే కంటివెలుగు:ఎమ్మెల్యే



నవతెలంగాణ- మిడ్జిల్

పేదల అంధత్య నివారణకోసమే సీఎం కేసీఆర్ కంటివెలుగు పథకాన్ని తీసుకొచ్చారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వేములలో వివాహవేడుకలకు హాజరైన అనంతరం గ్రామంలో కొనసాగుతున్నా కంటివెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించారు. శిబిరంలో కొనసాగుతున్న కంటిపరీక్షలు తీరును ఎమ్మెల్యే పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు.. కంటివెలుగులో భాగంగా కంటిచూపు సరిగ్గ లేనివారికి కంటిఅద్దాలను స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం లబ్దిదారులకు కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జంగయ్య, టీఆర్ఎస్ రాష్ట్ర యువత నాయకులు ఎల్లయ్యయాదవ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాండు, పీఎసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల నాయకులు బాలు, ఎంపీటీసీ యశోద, వీరారెడ్డి టీఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు భీమ్‌రాజ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కృష్ణకుమార్, వైద్య సిబ్బంది దేవయ్య, జంగయ్య, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

గండీడ్: మండలంలోని సాలార్‌నగర్‌లో గురువారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని వైస్ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, సర్పంచ్ బంటు సత్యమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ .. గ్రామంలో 18సంవత్సరాలు నిండిన వారికి విధిగా కంటిపరీక్షలు చేయాలని వైద్య సిబ్బందిని కోరారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం చంద్రశేఖర్, ఆరీఫ్, స్వాతి, సీహెచ్‌వో రాములు, శ్రీనివాస్, సూపర్వైజర్ శాంతమ్మ ఏఎన్ఎం శైలజ, అరుణ అంగన్వాడీ టీచర్ నవనీత, ఆశావర్కర్ మల్లికార్జునమ్మ, డీలర్ గోపాల్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

నవ తెలంగాణ- జడ్చర్ల

ఈ నెల 13నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశంలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని మండల విద్యావనరుల కేంద్రం అవరణలో ఏర్పాటుచేసిన ప్రజాసంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు.. త్వరలో చేపట్టబోయే దేశ జనాభాగణనలో బీసీ ఉపకులాల గణన చేపట్టాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటుచేయాలని, బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభల్లో రిజర్వేషన్లకు అనుకూలమని చెబుతున్న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వారి పార్టీలకు చెందిన, లోక్‌సభ సభ్యులు, రాజ్యసభసభ్యుల ద్వారా పార్లమెంట్లో బీసీ బిల్లుపెట్టించి జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొల్లెమోని నిరంజన్, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సురభి విజయ్‌కుమార్, జిల్లా నాయకులు గోపాల్, మాచారం శ్రీనివాస్, నియోజవర్గం కార్యదర్శి రామస్వామి, కట్ట మురళి, కార్మిక విభాగం మండల అధ్యక్షుడు చంద్రమౌళి, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరామ్‌యాదవ్, మండల కార్యదర్శి సురభి, రఘు, రమేష్, సురభి, ఆంజనేయులు పాల్గొన్నారు.

గాడిదల ఫామ్‌ను సందర్శించిన రావేప్ విద్యార్థులు

తిమ్మాజీపేట: మండలంలోని అవంచలో ఉన్న కెవికె పాలెం రావేప్ విద్యార్థులు బిజినపల్లిలో 18 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న శివశక్తి గాడిదల ఫామ్ గురువారం సందర్శించారు. ఈ గాడిదల మేతకు జొన్న గడ్డి గోధుమ పొట్టు కందిపొట్టు మొక్కజొన్న పొట్టును వేయాలని సూచించారు. గాడిదలు గర్భం దాల్చినప్పుడు వాటిని గుంపు నుంచి వేరుచేసి మరొక షెడ్యూల్ ఉంచాలని వారికి సూచిం చారు. గాడిద పాలలో యాంటీబయోటిక్స్ ఎక్కువగా ఉండడం వల్ల చిన్న పిల్లల లో రోగ నిరోధక శక్తి పెంచుతుందని అలాగే వీటిని సౌందర్య ఉత్పత్తులలో వాడు తారని తెలిపారు. ఇంకా గాడిద మూత్రాన్ని ఆయుర్వేద ఔష ధాలలో ఉపయో గిస్తారని వాటి పేడను పంటలకు ఎరువుల వాడుకోవచ్చని తెలి పారు. గాడిదలు రోగాల బారిన పడకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి పశువైద్యున్ని సంప్రదిం చాలని ఫామ్ యజమానికి సూచించారు. ఫామ్ను సందర్శిం చినవారిలో విద్యార్థులు శిరీష, పవిత్ర, మెహరాజ్, భవ్యశ్రీ, సంధ్య హారిక ఉన్నారు.

విద్యార్థులకు కరాటే బెల్ట్స్ ప్రదానం



నవతెలంగాణ- జడ్చర్ల:

మండలంలోని గంగాపూర్‌లో గురువారం జెడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన కరాటే బెల్ట్స్ గ్రేడింగ్ పరీక్షలు, పలువులురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కరాటేలో బెల్ట్స్ సాధించారు. నిక్షిత, రుతిక్, లలిత్ ప్రసాద్‌లకు గ్రీన్ బెల్ట్స్, ఆనంద్, వర్షిత్, చరణ్, యశ్వంత్‌లకు ఆరెంజ్ బెల్టులు, శ్రీను, కుమార్, ధనుష్, ఎండీ ఆదిల్, సాత్విక్‌లకు ఎల్లోబెల్ట్స్ సాధించినట్లు ఫౌండర్ కేశవ్ గౌడ్ అన్నారు. గెలుపొందిన విద్యార్థుల కు మాస్టర్ కేశవ్ గౌడ్, స్థానిక కరాటే మాస్టర్ శివకుమార్‌యాదవ్, కార్తీక్ తది తరులు పాల్గొని బెల్ట్స్, సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ -రాజాపూర్

మండలంలోని గురువారం మల్లేపల్లి గ్రామానికి చెందిన బోయ లింగం కూతురు అఖిల వివాహానికి రూ. 10 వేలు ఆర్థిక సాయాన్ని పార్టీ యువ నేతచించోడ్ అభిమన్యు రెడ్డి యువసేన సభ్యుల ద్వారా సాయాన్ని బాధితులకు అందజేశారు. అదేవిధంగా వడ్డే పరుశరాములు కూతురు రేణుక వివాహానికి రూ.10వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా మండలంలో ఖానాపూర్ గ్రామనికి చెందిన మహమ్మద్ యాసిన్ సాహెబ్ (74) అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం విషయం తెలి సిన యువసేన సభ్యులు పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి విషయం తెలిసిన వెంటనే వారి మృతిపట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించి అంత్యక్రియలకు ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5వేలు ఆర్థిక సాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి బాలానగర్ మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, అల్వాల శ్రీశైలం, డీలర్ చిన్నారెడ్డి, రాములు, దండు రంగయ్య, పోలేమోని శ్రీను, వడ్డే యాదయ్య, మొగిలయ్య, యాదయ్య, బోయనరేష్, శ్రీను, కృష్ణయ్య యువసేన నాయకులు, ముస్తాఫా, వెంకటయ్య, హాజీ ఇబ్రహీం, పూజారి శేఖర్, రషీద్, రుక్కు, ఖైసర్, హప్పి సాబ్, శంషు, సిరాజ్, ఖలీల్, ఖాజా, మదహర్, దస్తగిర్, సాధక్, మైనోద్దీన్, ఇర్ఫాన్, అజామ్, జంగిర్, నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.





ఎలాంటి ఆటంకులు లేని ప్రభుత్వ ప్లాట్లు

- కలెక్టర్ జి.రవినాయక్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

అమిస్తాపూర్ వద్ద ఉన్న సారిక టౌన్షిప్, అలాగే పోతులమడుగు టౌన్షిప్‌లో ఓపెన్ ప్లాట్లు పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే రూపొందించిన లే-అవుట్ల ఎలాంటి ఆటంకాలు లేవని కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. పోతుల మడుగు, సారిక టౌన్‌షిప్‌లలోని ఓపెన్ ప్లాట్లకు ఈనెల 16 నుంచి 18 వరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బాదం రామస్వామి ఆడిటోరియంలో నిర్వహించనున్న బహిరంగ వేలం సందర్భంగా అవగాహన నిమిత్తం గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రిబిడ్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సారిక టౌన్షిప్‌తోపాటు, పోతులమడుగు టౌన్షిప్‌లోని ప్లాట్లను తాను స్వయంగా సందర్శించడం జరిగిందని ,ఈ రెండు టౌన్షిప్‌లో అన్ని రకాల సౌకర్యాలతో పాటు, కలెక్టర్ కార్యాలయానికి, నేషనల్ హైవేకి దగ్గరగా ఉన్నాయని, అదేవిధంగా ధర కూడా అందరికీ ఆమోదయ యోగ్యంగా ఉందని అన్నారు. ఐదేళ్లలో ఈ ప్లాట్ల విలువలు సగానికి సగం పెరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రైవేటు ప్లాట్లు, లే-ఔట్లలో తీసుకున్నట్లయితే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుందని, ఈ రెండు లే అవుట్లు పూర్తిగా ప్రభుత్వమే చేస్తున్నందున ఎలాంటి అనుమానాలు, సందేహాలు అవసరం లేదని, ఈ ప్లాట్‌లపై ఏవైనా సమస్యలు వచ్చినట్లయితే ప్రభుత్వమే వాటి బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు బాగా ఆలోచించి ఈ ప్లాట్లను కొనుగోలు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ నెల 11, 12 తేదీలలో సెలవులు ఉన్నందున ప్లాట్లు తీసుకోవాలనుకునే వారు స్వయంగా సందర్శించవచ్చు అని ఆయన వెల్లడించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు సారిక టౌన్షిప్, పోతుల మడుగు టౌన్ షిప్ ప్లాట్ల గురించి వివరించారు. గృహ నిర్మాణ శాఖ ఈఈ, వైద్యం భాస్కర్ ఎల్డీఎం భాస్కర్లు రెండు టౌన్షిప్‌లలో ఉన్న ప్లాట్‌ల కొలతలు, లే-అవుట్ రహదారులు, ఇతర వసతులు, బ్యాంకు రుణం, వడ్డీ తదితర వివరాలను వెల్లడించారు. అమిస్తాపూర్‌లోని సారిక టౌన్‌షిప్‌లో ఉన్న 96 ప్లాట్లకు మార్చి 17, 18 తేదీలలో మహబూబ్‌నగర్‌లోని బాదం సరోజిని ఆడిటోరియంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్లాట్లు 60 చదరపు గజాలు మొదలుకొని, 266 చదరపు గజాల వరకు ఉన్నాయి. వీటికి కనీస ధర 7- 8 వేల రూపాయలు నిర్ణయించినట్లు తెలిపారు. పోతులమడుగులో ఉన్న 160 ఓపెన్ ప్లాట్ లకు మార్చ్ 16, 17, 18 తేదీలలో మహబూబ్ నగర్ లోని బాదం సరోజిని ఆడిటోరియంలో బహిరంగ వేలం నిర్వహిం చనున్నారు. పోతులమడుగు టౌన్షిప్ లో ఉన్న ప్లాట్లు 140 చదరపు గజాలు మొదలుకొని 400 చదరపు గజాలు వరకు ఉన్నాయని, వీటికి కనీస ధర 5500-6000 రూపాయల వరకు నిర్ణయించారు. ఈ ప్లాట్‌లకు నిర్వహించే బహిరంగ వేలంలో పాల్గొనేవారు ధరావత్తు కింద పదివేలు చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. ఈ లే-అవుట్లు పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో రూపొం దించి, అనుమతించిన లే-అవుట్లని, ఎలాంటి చిక్కులు గాని, వివాదాలు కానీ లేవని, వెంటనే ఈ ప్లాట్లలో నిర్మాణాలను కూడా చేపట్టేందుకు నివాసము మరి యు బహుళ ప్రయోజనాలు ఉన్న ప్లాట్ లని వారు తెలిపారు. అదే విధంగా భూమికి సంబంధించి ఎలాంటి మార్పులు చేయాల్సిన అవసరం కూడా లేదని, ముఖ్యమైన ప్రాంతాలలో ఈ ప్లాట్లు ఉన్నాయని, అన్ని వసతులతో ,అంతర్గత రహదారుల నిర్మాణం, వీధి దీపాలు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రణాళిక బద్ధంగా ఈ లే-ఔట్లను ప్రభుత్వమే అభివృద్ధి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పాల్గొన్నారు.



మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలు

నవ తెలంగాణ-మహబూబ్ నగర్

సమాజంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కోవడానికి ఎన్నో చట్టాలు ఉన్నాయని ఎస్పీ కే నరసింహ అన్నారు. గురువారం డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ మహబూబ్‌నగర్ తరపున జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్‌హాల్‌లో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాంఫర్ ఉమెన్ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ఎస్పీ నరసింహ హాజరై మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కోవడానికి చాలా రకాల చట్టాలు వచ్చాయని చాలామంది మహిళలకు అవగాహన లేక అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్త్రీల హక్కులు, చట్టాల గురించి వివరించారు. పూర్వ కాలం మహిళలు సమానత్వ చట్టాలు ఎన్నో ఉన్న నేటి వరకు మహిళలకు సమానత్వ రక్షణ కరువైనది, ప్రస్తుతం మహి ళలు చట్టాల అవగాహన గురించి తెలుసుకొని వారి జరుగుతున్న అన్యాయాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని చెప్పారు. జిల్లా పోలీసు తరపున కళాబృందం, ఆం టీ హ్యూమన్ ట్రాఫికింగ్, షీటీం ద్వారా నిత్యం అవగాహన చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సంధ్యారాణి, సీనియర్ సివిల్ జడ్జ్/డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ, రామ్ బక్ష్ అడ్మిన్ పీపీ, బి జనార్ధన్ పీపీ, డాక్టర్ తిరుపతి, డీఎస్పీలు వెంకటరమణరెడ్డి, మధు, కొందరు సీనియర్ న్యాయవాదులు, జిల్లా పోలీస్ మహిళ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులు సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవతెలంగాణ -బల్మూరు

సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా గర్భిణులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండగలరని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని వసతులను ఆయన పరిశీలించారు. రోగులతో మాట్లాడి అక్కడి వైద్య సేవలపై ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నాయని లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణుల వివరాలను అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేసిన కేసుల్లో సాధారణ ప్రసవాల వివరాలను, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణుల వివరాలను వైద్యురాలతో అడిగి తెలుసుకున్నారు. స్టోర్‌ను పరిశీలించి మందుల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రికి వచ్చిన గర్భిణులతో కలెక్టర్ మాట్లాడుతూ... గర్భిణులు తమ ఆరోగ్యంతోపాటు కడుపులో ఉన్న బిడ్డ ఆరోగ్యం కోసం పాటించాల్సిన చర్యలు తీసుకోవాల్సిన సమతుల్య ఆహారాన్ని తీసుకునేలా ఆశ ఏఎన్ఎంలు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీలతో పాటు ఉండే వారు పాటించాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ వివరించారు. ఆశాలు గర్భిణీలు వారానికి ఒకసారి గర్భిణి మహిళల ఇండ్లను సందర్శించి రక్తహీనత, ఇతర ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించి వారికి అవసరమైన మందులను అందజేసి ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. గర్భిణీలకు అవసరమైన వివిధ రకాల పరీక్షలు నిర్వహించి రుగ్మతలు గల వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గర్భిణీలకు ఆసుపత్రిలో జరుగుతున్న చికిత్స వివరాలు, ప్రసూతి కోసం అచ్చంపేట ఆసుపత్రికి వెళ్లే సందర్భంలో రవాణా ఖర్చుల డబ్బులు అందుతున్నాయా లేదా అనే విషయాలను గర్భిణీలతో అడిగి తెలుసుకున్నారు. ప్రతి గర్భవతి కి తప్పని సరిగా ఉచిత సేవలు అందాలన్నారు. ప్రతి ఏఎన్ఎం, ఆశ కార్యకర్త గర్భవతుల్లో ఉన్న ప్రమాదకర పరిస్థితులను ముందుగా గమనించి తగిన సమయంలో అవగాహన కల్పించాలన్నారు. గర్భవతులకు సుఖ ప్రసవం జరిగే వరకు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కొండనాగుల ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన కంటివెలుగు కేంద్రాన్ని సందర్శించి, కంటి వెలుగు కార్యక్రమం వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా కంటివెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుం దని, నేటి వరకు 2 లక్షల 50 వేల 431 మందికి కంటి పరీక్షలు నిర్వహిం చడం జరిగిందని అందులో దగ్గరచూపు సమస్య ఉన్నవారికి నేరుగా అప్పటికప్పుడే 26,477 మందికి రీడింగ్ కంటి అద్దాలను అందజేయడం జరిగిందని, దూరపు సమస్య ఉన్నవారికి ప్రిసెప్షన్ ఆర్డర్ ద్వారా 4938 మందికి ఆర్డర్ చేసి తెప్పించి అందజేసినట్లు తెలిపారు. కొండనాగుల ప్రాథమిక పాఠశాలల సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు అమలు చేస్తున్న తొలిమెట్టు కార్యక్రమ అమలు తీరును ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించేందుకు కలెక్టర్ విద్యార్థులను టెక్స్టబుక్ పాఠాలను చదివించారు. విద్యార్థుల సామర్థ్యాలను మరింతగా పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. తప్పనిసరిగా కథల పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని, పాఠశాలలో తప్పనిసరిగా లైబ్రరీని అమలుపరచాలని ఆదేశించారు. విద్యార్థుల తరగతులు వారిగా సామర్థ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. కలెక్టర్‌తోపాటు బల్మూర్ వైద్యాధికారి ప్రశాంతి, వైద్య సిబ్బంది తదితరులుఉన్నారు.



రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభం

రాజాపూర్: మండలంలో ఎంపీపీ సుశీలరమేష్‌నాయక్ బాలాజీ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌ను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్‌పట్ల ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



చట్టాలపై అవగాహన పెంచుకోవాలి : జూనియర్ సివిల్ జడ్జీ

పెబ్బేరు : మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని వనపర్తి జూనియర్ సివిల్ జడ్జి జానకి సూచించారు. గురువారం పెబ్బేరు మున్సిపాలిటీ సమావేశ మందిరంలో మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, చట్టాలపై అవగాహన లేకపోవడం బాధాకరమన్నారు. మహిళలు కుటుంబ సభ్యులతో గొడవపడి వివిధ రకాల కేసుల్లో కోర్టుకు వస్తున్నారనిచట్టంపై అవగాహన ఉంటే వాటిని అధిగమిస్తారని అన్నారు , సీనియర్ న్యాయవాది పుష్పలత మాట్లాడుతూ మహిళలు పట్ల జరుగుతున్న దురాఘతాలకు చాలా రకాల కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ఫోక్సో ,డీవీసీ , భరణం కోరే కేసు తదితర కేసులపై మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలకు కోర్టు కల్పించే అవకాశాలను సద్వినిగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కరుణశ్రీ, మున్సిపల్ కమిషనర్ జాన్ కృపాకర్, లోక్అదాలత్ సిబ్బంది నాగలక్ష్మి, నాయకులు సాయినాథ్, మహిళలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీటీచర్‌కు ఉత్తమ అవార్డు



చిన్నంబావి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పెద్దమారు గ్రామానికి చెందిన ఒకటో అంగన్‌వాడీ కేంద్రం టీచర్‌గా పనిచేస్తున్న బాపనపల్లి గోవిందమ్మ బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆసీస్ సంగ్వాన్ చేతుల మీదుగా మండల ఉత్తమ అంగన్వాడీ టీచర్‌గా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఉత్తమ అంగన్వాడీ టీచర్ అవా ర్డుని అందుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

- ఇన్‌చార్జీ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



వనపర్తి /వనపర్తిరూరల్ : పేద ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయాలని జిల్లా ఇన్ర్ఛార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. గురువారం వనపర్తి మండలంలోని కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇన్‌చార్జీ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి సిబ్బంది అధికారులు హాజరై తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం కడుకుంట్ల గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి, లబ్దిదారులతో మాట్లాడారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కంటివెలుగు అమలులో విజయ వంతంగా నిర్వహిస్తున్నామని,ఏ విధమైన అలసత్వం ప్రదర్శించకుండా నిర్దేశి ంచిన లక్ష్యం చేరాలని సూచించారు. అనంతరం కంటి అద్దాలను పంపిణీ చేశారు.మన ఊరు మన బడి కార్యక్రమం కింద నిర్మించిన పనులను ప్రభుత్వ పాఠశాలలో తనిఖీ చేశారు.గ్రామంలో లైబ్రరీని సందర్శించారు. ఏర్పాటు చేసిన ఆయిల్ ఫామ్ నర్సరీని పరిశీలించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద నిర్వహి స్తున్న నరసారిని పరిశీలించి మొక్కలు ఎండిపోకుండా ఉదయం, సాయ ంత్రం నీరు పట్టించాలనిఆదేశించారు.కార్యక్రమంలో డీపీఓ సురేష్, డీఎంహెచ్ఓ రవిశంకర్, ఎంపీడీవో ఏపీవో హెడ్మాస్టర్, వైద్యాధి కారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మగౌరవం కోసమే.. రాజీనామా

- జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి
- 20 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాం.. ఎవరికీ చేయిచాచలేదు
- పెద్దమందడి, వనపర్తి ఎంపీపీలు మేఘా రెడ్డి, కిచ్చారెడ్డి
- బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పిన జెడ్పీ చైర్మన్,ఎంపీపీలు, ఎంపీటీసీలు,సర్పంచులు





నవ తెలంగాణ - వనపర్తి

బీఆర్ఎస్‌లో ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టలేకే రాజీనామాకు సిద్ధపడినట్లు వనపర్తి జెడ్పీ చైర్మన్ లోక్నాథ్‌రెడ్డి అన్నారు. గురువారం ఖిల్లాగణపురం మండలం సల్కేలాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు పెద్దమందడి ఎంపీపీ మెగా రెడ్డి, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి సల్కేలాపురం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చరణ్‌కుమార్‌రెడ్డి పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ మామూలు కార్మికులు సైతం ఆత్మగౌ రవం కోరుకుంటారని, అలాంటిది ప్రజలిచ్చిన అధికారంలో ఉండి కూడా ఆత్మ గౌరవాన్ని పొందలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. రాజీనామా చేసిన తాము ప్రజల్లోకి వెళ్లి ఎందుకు అభివృద్ధి చేయలేక పోయామో, ఎందుకు వాగ్దానాలు నెరవేర్చలేక పోయామో ప్రజలకు వివరిస్తామని చెప్పారు. ప్రజలు ప్రత్యామ్నాయం ఎలా సూచిస్తే ఎలా కోరుకుంటే అలాగే ముందుకెళ్తామన్నారు. ఈ మేరకు మరో 20 రోజుల తర్వాత పాత్రికేయుల సమక్షంలోనే మా కార్యాచరణ వెల్లడిస్తామని వివరించారు.మేఘారెడ్డి మాట్లాడుతూ 20 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాం.. ఎవరినీ చేయి చాప లేదు. తాము 20 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నామని ఎవరితోనూ ఏనాడు రూపాయి ఆశించకుండా రాజకీయం చేశామని తాను అలా చేసినట్లు లేకపోతే లీగల్‌గా సంపాదించలేదని నిరూపిస్తే ఉరి వేసుకునేందుకు సిద్ధమని, ఇదే తరహాలో ఉరి వేసుకునేందుకు మంత్రి నిరంజన్‌రెడ్డి సిద్ధమా అని బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ సవాల్ విసిరారు. నిరంజన్ రెడ్డికి నీళ్ల నిరంజన్ రెడ్డి పేరు వచ్చేందుకు తమ శ్రమే కారణమన్నారు. ఈ ప్రాంతానికి నీళ్లు తెచ్చింది ఎవరో ప్రజల మనసుల్లో ఉందని, త్వరలో ప్రజలు చెప్పే రోజులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వనపర్తిని వనపర్తి వారే పాలించాలని పక్క ప్రాంత వ్యక్తులకు అవకాశం ఇవ్వద్దని నియోజకవర్గ మేధావులు , విద్యావంతులు, ఉద్యోగులు, యువత, ప్రజలు ఆలో చించాలని పిలుపునిచ్చారు. అనంతరం నియో జకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు ఎంపీటీసీలు మార్కెట్ డైరెక్టర్లతో పాటు మాజీ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.

రాజీనామా చేసిన ప్రజా ప్రతినిధులు

బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన వారిలో జెడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి తో పాటు వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి, పెద్దమందడి సర్పంచు వెంకటస్వామి సాగర్, వెల్టూర్ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ముందరి తండా సర్పంచ్ జయంతి, మంగంపల్లి సర్పంచ్ శారదా మేఘారెడ్డి, మణిగిల్ల సర్పంచ్ సరితా తిరుపతిరెడ్డి, చీకర్ చెట్టు తండా సర్పంచ్ రాధాకృష్ణ నాయక్, అమ్మపల్లి సర్పంచ్ రమేష్ యాదవ్, స్కూల్ తండా సర్పంచ్ మెగా వత్ సజ్జిని, చిలుకటోని పల్లి సర్పంచ్ పద్మకృష్ణ, వనపర్తి మండలం సవాయిగూడెం సర్పంచ్‌సువర్ణ కిచ్చారెడ్డి, ఎంఎటీసీలు ఎంపీపీలుగా కొనసాగుతున్న మేఘ రెడ్డి కిచ్చారెడ్డి, కాశీంనగర్ ఎంపీటీసీ నాగరాజు గట్ల ఖానాపూర్ ఎంపీటీసీ దామోదర్, సల్కేలాపురంఎంపీటీసీ లావణ్య జితేందర్‌రెడ్డి, వెల్టూరు ఎంపీటీసీ అంజనమ్మ, పెద్ద మందడి ఎంపీటీసీ భారతి, పామిరెడ్డి పల్లి ఎంపీటీసీ ఇంది రమ్మలతో పాటు దాదాపు 300 మంది వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,కార్యకర్తలు రాజీనామా చేసిన వారిలో ఉన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలని వినతి



వనపర్తి : జిల్లాలోని పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు వేతనాలు పెంచాలని కోరుతూ సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏఓకు ఏడు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ .. జిల్లాలో 263 పరిశ్రమలు చిన్న ,మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయన్నారు. పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామంలో ఏబీడీ లిక్కర్ కంపెనీ, కొత్తకోట మండలం రామకృష్ణాపురంలో శ్రీ కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ పెద్ద కంపెనీలుగా ఉన్నాయని పేర్కొన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు నాలుగు, రైసు , ఆయిల్ మిల్లులు 14 మండలాల్లో ఉన్నాయని తెలిపారు. ఒరిస్సా , బీహారు,రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ తదితర ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి అతి తక్కువ వేతనాలతో 12 ,14 గంటలు విధులు నిర్వహిస్తున్నారన్నారు. కేవలం రూ.350/-, రోజుకు ఇచ్చి ,పురుషులకు 415/-లు రోజుకు ఇచ్చి పని చేయించడం అన్యాయమని పేర్కొన్నారు. షుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు భయంతో వణికిపోతున్నారన్నారు. శ్రీ రాజేశ్వరి పాల ఉత్పత్తి ఫ్యాక్టరీలో పనిచేస్తున్న మహిళలకు అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి అన్ని పరిశ్రమల్లో కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఆయా రంగాల కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్ తదితర కార్మిక చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 73 షెడ్యూలు పరిశ్రమల్లో కనీస వేతనాలను సవరించి వేతనాలు పెంచాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ,జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సీఐటీయూ నాయకులు నరసింహ, సత్యం, ప్రభాకర్ రెడ్డి తదితరులు వినతిపత్రాన్ని అందజేశారు.

కేంద్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

- జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి



వనపర్తి : రైతాంగ, కార్మిక కర్షక హక్కులను కాల రాస్తున్న కేంద్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారి పిలుపునిచ్చారు. గురు వారం సీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని వనపర్తి మండ లంలోని పెద్దగూడెం,కడుకుంట్ల గ్రామాలలో ప్రచా రం నిర్వహించారు. పెద్దగూడెంలో వ్యవసాయ కూలీలతో రైతు సంఘం జిల్లాకార్యదర్శి , సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణలు మాట్లా డుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గిం చాలన్నారు. పెంచిన గ్యాస్, పెట్రోల్ , డీజిల్ ధరల ను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. వ్యవసాయ మార్కెట్లో దళారీ వ్యవస్థను రద్దు చేయాలన్నారు. స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని పేర్కొన్నారు.ఉపాధి హామీ కూలీలకు సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని రోజు కూలి రూ.600 చెల్లించాలన్నారు. పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేయాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలనే డిమాండ్ల సాధన కోసం ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. చలో ఢిల్లీ కార్యక్రమంలో లక్షలాదిమంది కార్మికులు, కర్షకులు, రైతాంగం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఆత్మకూరు : అమరచింత పట్టణంలోని రాజవళి దర్గా ఉర్సులో పాల్గొనాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని దర్గా కమిటీ గురువారం ఆహ్వానించారు. ఈ నెల 10 ,11 ,12తేదీలలో అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని మహిమాన్విత హజరత్ సయ్యద్ షా రాజవలి దర్గా ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి నిర్వహణ కమిటీ ప్రత్యక్షంగా కలిసి ఆహ్వానించారు. శనివారం జరిగే చాదర్ ఊరేగింపులో చిట్టెం రామ్మోహ న్‌రెడ్డి పాల్గొంటారని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. రాజావలి దర్గా ఉర్సు అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తారని తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రాజవలి దర్గా కమిటీ సభ్యులు మైను, రఫీ , మోహిన్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకేజీని అరికట్టండి



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట 7 వార్డులో గత కొన్నేళ్ల నుంచి రామన్‌పాడ్ నుంచి వచ్చే నీరు గుట్ట మీది ట్యాంక్ లోకి వెళ్లే దారిలో చిన్న లీకేజీ ఏర్పడింది. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన నామమాత్రంగా సిమెంట్ కాంక్రీట్ వేసి చేతులు దులుపేసుకుంటున్నారనే ఆరోపణలు లేకపోలేదు. అక్కడ నీరు లీకేజీ అవుతుండటంతో నాచు ఏర్పడింది. దీంతో పాదాచారులు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. ఆ పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. గతంలో ఈ ప్రదేశంలో విద్యుదాఘాతానికి గురై ఓ ఆవు మృత్యువాత పడింది. ముున్ముందు ఆ ప్రాంతంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి లీకేజీని అరికట్టి ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు. ఇటీవల వాటర్ ట్యాంక్ ఓవర్ ఫ్లై కావడంతో ఈ ప్రదేశంలో డ్రైనేజీ గుండా నీరు ప్రవహించి డ్రైనేజీ నిండిపోయి పక్కనే ఉన్నటువంటి ఇంటిలోకి నీరు చేరి బియ్యం , వస్తువులు పాడయ్యాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు.

వివాహ వేడుకల్లో .. ఎమ్మెల్యే చిట్టెం



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గౌనీ వేణుగోపాల్ రెడ్డి కుమార్తె వివాహానికి ఎమ్మెల్యే చిట్టెంరామ్మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు బీ.భాస్కర్, కరే శ్రీను, రవీందర్, మాజీ వార్డు మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే ప్రశాంత్ కుమార్‌రెడ్డి ,నాగరాజు గౌడ్, అయుబ్ ఖాన్, గంగాధర్ గౌడ్, పరమేష్, రాజశేఖర్ రెడ్డి, ఈర్ల దిన్నె శ్రీనివాసులు, భగవంతు, తదితరులు పాల్గొన్నారు.

వృథాగా నీరు..!



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని 25 వ వార్డు పోలీస్ క్వార్టర్స్ ప్రాంతంలో కొన్ని రోజులుగా నీరు వృథాగా పోతుంది. ఓ పక్క వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో నీటిని పొదుపుగా వాడుకోవాల్సి ఉండగా ఇలా వృథాగా పోవడం విశేషం. ఈ విషయమై వార్డు కౌన్సిలర్ నక్క రాములు ఎన్నోసార్లు లైన్‌మెన్‌ల దృష్టికి తీసుకువెళ్లి అక్కడ ఆన్‌ఆఫ్ ఏర్పాటు చేయాలని కోరినా ఇంతవరకు ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటి వృథాను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దాడికి పాల్పడినవారిని అరెస్ట్ చేయాలని రాస్తారోకో



ఆత్మకూర్ : దళితులపై దాడి చేసిన నిందితులను అరెస్ట్ చేయాలని , దళిత సంఘాల నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనవరి 26 పినంచర్ల గ్రామంలో దళితులపై దాడి జరిగితే నాలుగు రోజుల తర్వాత ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. ఆ గ్రామ దళితులపై కౌంటర్ కేసు 30న ఫిర్యాదు చేస్తే అదే రోజు ఆగమేఘాలమీద ఎఫ్ఐఆర్ నమోదు చేశారని విమర్శించారు. పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడంలో అలసత్వం వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత సంఘాలు ధర్నా చేస్తే దళిత సంఘాలపై కూడా అక్రమంగా పోలీస్ కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.నిందితులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి రెండు నెలలు గడుస్తున్న అరెస్టు చేయకపోవడంలో అంతర్యమేమిటో అర్థం కావడంలేదని అన్నారు. దళితుల పట్ల ఆత్మకూరు సీఐ,ఎస్ఐలు చిన్నచూపు చూస్తూ దాడులు చేసిన వారిని వదిలి దళితుల, దళితుల సంఘాలపై కౌంట ర్ కేసులు పెట్టడం, ఎస్సీ, ఎస్టీ కేసులను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శిం చారు. నిందితులను అరెస్టు చేసి కౌంటర్ కేసులు ఎత్తివేయాలని లేనిచో దళిత సంఘాలు, వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘాల నాయ కులు ఎస్ విజయ్, కేవీపీఎస్,ఎం ప్రకాష్ బీఎస్పీ, ఎస్. రాజు ,కురుమూర్తి ,సత్యం బుచ్చన్న సీపీఎం ఏ అబ్రహం, సీపీఐ ప్రసాద్ వెంకటయ్య సీపీఐ ఎంఎల్ (ప్రజాపంథా,) శివరాములు ,అశోక్, మహన్మోహన్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

హర్షవర్ధన్‌రెడ్డిని బలపరచండి : కాంగ్రెస్



ఆత్మకూరు : ఆత్మకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల ,హైస్కూల్, ఆరేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి మండల అధ్యక్షుడు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ ,మధు ,విష్ణు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని జూనియర్ కళాశాలలో చదువుతూ బీసీ బాలుర వసతిగృహం విద్యార్థులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహిం చారు. ఈ పరీక్షలు తిప్పుడంపల్లి పీహెచ్‌సీ వైద్యులు శరత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, రోగాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహార్డినేట్ ఆఫీసర్‌అయూబ్ ఖాన్ , సూపర్‌వైజర్ ఏ నరేందర్‌గౌడ్, హెల్త్ అసిస్టెంట్లు ,ఆశా వర్కర్లు ,వసతి గృహ అధికారి రఫీక్, సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

‘కంటివెలుగు’ను సద్వినియోగం చేసుకోండి

- మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీసాయి

పెబ్బేరు : 'కంటివెలుగు'ను కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయి కోరారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని 9 వ వార్డ్ తాపీ మేస్త్రి సంఘ భవనంలో కౌన్సిలర్ అశ్విని సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ కంటివెలుగును కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాన్ కృపాకర్, 9వ వార్డ్ కౌన్సిలర్ అశ్విని సత్యనారాయణ,10 వ వార్డ్ కౌన్సిలర్ పద్మ వేణుయాదవ్,8 వ వార్డ్ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి, మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు, మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది , కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



వీపనగండ్లలో..



పెబ్బేరులో..

తుంకుంటలో 'కంటివెలుగు'

వీపనగండ్ల : మండలంలోని తూంకుంట గ్రామంలో రెండో విడుత కంటివెలుగు శిబిరాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి ఉచితంగా అద్దాలతో పాటు కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వి నియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త మౌలాలీ, డాక్టర్ స్వాతి, రాజశేఖర్, ఏఎన్ఎంలు , ఆశ కార్యకర్తలు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

వీపనగండ్ల : మండలంలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన పెద్ద కురుమయ్య,కృష్ణవేణులమ్మ కుమార్తె అంజనమ్మ వివాహానికి ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ ట్రస్ట్ చైర్మన్ ,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్ రూ.5000వేల ఆర్థికసాయం చేశారు.గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లుపేర్కొన్నారు.రానున్న రోజుల్లో సైతం సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో బసాపురం వెంకటస్వామి గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, సిద్దు, శ్రీను, మీసాల కుర్మయ్య ,ఉడత కురుమయ్య, గోవుల నాగరాజు, గోవుల జేసీబీ కురుమయ్య , గోవుల కృష్ణయ్య , సంగనముని జమ్ములు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ధరూర్ : ధరూర్ మండల కేంద్రంకు చెందిన బసవరాజ్ గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి

వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ్ కె.టి దొడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుంది, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డీఆర్ విజయ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు డీ.ఆర్ శ్రీధర్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'పది'పరీక్షలకు సన్నద్ధం కావాలి

- డీఈవో గోవిందరాజులు



నవ తెలంగాణ- కందనూలు

మండలంలోని శ్రీపురం తూడుకుర్తి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను డీఈవో గోవిందరాజులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం జరిగే ప్రత్యేక తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్నాక్స్ అందజేశారు. ప్రత్యేక ప్రణాళికతో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. సామర్థ్యాలను మరింతగా పెంచే విధంగా ఉపాధ్యాయులు తొలిమెట్టు కార్యక్రమాన్ని పాఠశాలలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పదోతరగతి పరీక్షలకు ఇంకా మూడు వారాల గడువు మాత్రమే ఉందని సమయాన్ని వృథా చేయకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. విద్యార్థులు 10 పరీక్షలను ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా మొదట వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయాలన్నారు.ఆయా పాఠశాలల్లో కొనసాగుతున్న మనఊరు- మనబడి పనులను పరిశీలించారు. డీఈవోతోపాటు స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వరశెట్టి, హెచ్ఎం వెంకటయ్య, లక్ష్మణ్ ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం



నవతెలంగాణ-కోడేరు

మండలంలోని రాజాపూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సహకారంతో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రా రంభమవుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్య క్షుడు సూర్య రాజశేఖర్‌గౌడ్, రాజాపూర్ సర్పంచ్ లీలావతి మధుగౌడ్, నర్సా యిపల్లి సర్పంచ్ సత్యం యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే మర్రి



నవతెలంగాణ- తెలకపల్లి

మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన బాలపీరు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి గురువారం పెద్దపల్లి గ్రామానికి చేరుకుని బాధితున్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనసూయసుధాకర్, ఉప సర్పంచ్ జయరాం, తెలకపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ మా మిళ్లపల్లి యాదయ్య, ఎంపీటీసీ రెడ్డపాకుల రమేష్, రైతుబంధు మండల అధ్యక్షుడు జి మాధవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన ఎన్‌వీ ఫౌండేషన్ చైర్మన్

నవతెలంగాణ-కోడేరు

మండలంలోని బావాయిపల్లి గ్రామానికి చెందిన సాయికుమార్ ఆహ్వానం మేరకు పుట్టు వెంట్రుకల కార్యక్రమాని కి ఎన్‌వీ ఫౌండేషన్ చైర్మన్ నక్క వేణుగోపాల్‌యాదవ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వీ ఫౌండేషన్ కో -ఆర్డినేటర్ ఇంజమూరి దశరథంయాదవ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు డి రాజశేఖర్, మధు, తారక రాముడు, రాజు, ప్రవీణ్ కుమార్, నిరంజన్, రాంబాబు పాల్గొన్నారు.

విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యం

- ఎంపీపీ కొమ్ము మధు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ-తెలకపల్లి

నాణ్యమైన విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తీసుకురావాలని, సమాజ అభివృద్ధికి తమ తోడ్పాటును అందించాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. గురువారం మండలంలోని సిద్ధార్థ మోడల్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థి ఉపాధ్యాయులు అధికారులుగా విధులు నిర్వహించి తమ తోటి విద్యార్థులకు బోధన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభలో ఎంపీపీ కొమ్ము మధు ముఖ్యఅతిథిగా పాల్గొని చక్కగా బోధించిన విద్యార్థి ఉపా ధ్యాయులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఆర్ రమేష్, లక్ష్మమ్మ, ఎక్సైజ్ ఎస్ఐ జనార్దన్, ప్రిన్సిపల్ ఎం శ్రీనివాసులుగౌడ్, ఏం విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దళిత విలేకరుల హక్కులు సాధించుకోవాలి

నవ తెలంగాణ -ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని గురువారం హరిత హోటల్‌లో దళిత విలేకరుల రాష్ట్ర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలోని అంబేద్కర్ దళితులకు రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగింది. ప్రతి ఒక్క దళిత విలేకరులు ఏకమై తమకు రావాల్సిన హక్కులను రాబట్టుకునే విధంగా ప్రతి విలేకరి కష్టపడి హక్కులను సాధించుకోవాలన్నారు. అదేవిధంగా సమావేశానికి వివిధ జిల్లాల నుంచి వచ్చిన విలేకరులకు అధికారులతో తమ జిల్లాలో అధికారులతో అధికారులకు డబుల్‌బెడ్రూంలు తమకు రావాల్సిన హక్కుల విధానాలపై స్థానిక అధికారులతో తమ హక్కుల కోసం పోరాడాలని రాష్ట్ర అధ్యక్షులు విలేకరులకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సత్యవార్త ఎడిటర్ కృష్ణ, అడ్వకేట్ సురేష్, జిల్లా అధ్యక్షుడు వెంకటన్న, వనపర్తి జిల్లా ధనుష్, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ఆత్మకూర్ మైపాల్, విజయ్‌భాస్కర్, రజనీకాంత్ వర్మ, డేవిడ్, శాంతిరాజ్ పాల్గొన్నారు.



కంటి వెలుగు శిబిరం తనిఖీ

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్‌లాల్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో కంటివెలుగు అమలులో విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ఏ విధమైన అలసత్వం ప్రదర్శించకుండా నిర్దేశించిన లక్ష్యం చేరాలని సూచించారు. అనంతరం లబ్దిదారులతో మా ట్లాడి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. ప్రదీప్, డీపీవో రేణయ్య, వైద్య అధికారులు, సర్పంచ్‌అశోక్, గ్రామ కార్యదర్శి, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



పోరాటాలకు సిద్ధం కండి



- సీపీఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, వర్ధం పర్వతాలు

నవతెలంగాణ- కోడేరు

మండలం కేంద్రంలో సీపీఎం మండల కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ మతోన్మాద విధానాల వ్యతిరేకంగా బస్సుయాత్రలను నిర్వహిస్తామన్నారు. దేశంలో, రాష్ట్రంలో బీజేపీ మత తత్వాన్ని ఎక్కడికక్కడ అడ్డుకట్టలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చినాక దళితులు మైనారిటీలు పేదల పై దాడి చేస్తూ రాజ్యాంగ హక్కులని హరిస్తున్నారన్నారు. ఈ విధానాల వ్యతిరేకంగా సీపీఎం పార్టీ శ్రేణులు ప్రజల్ని చైతన్యం చేస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 15 నుంచి 30 వరకు కేంద్రాన్ని వ్యతిరేకిస్తూ ఎక్కడికక్కడ నిరసన చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 28న జిల్లా కేంద్రంలో బస్సు యాత్ర బహిరంగసభ ఉంటుందన్నారు. 29న హైదరాబాద్ నడిబొడ్డున భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నాలన్నారు. ఈ బహిరంగ సభకు సీపీఎం పార్టీ అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పి నరసింహ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి శివవర్మ, జి అశోక్, మండల కమిటీ సభ్యులు మాలిక్, సీపీఎం నాయకులు ఎం తారాసింగ్, శివశంకర్, కార్తీక్, మరాఠీ వెంకటయ్య, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-తెలకపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ భాస్కర్ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తాళ్లపల్లిలో కంటివెలుగు వైద్యకేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ .. గ్రామంలో 18సంవత్సరాలు నిండిన వారికి విధిగా కంటిపరీక్షలు చేయాలని వైద్య సిబ్బందిని కోరారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్‌గౌడ్‌తోపాటు ఉపసర్పం చ్ ఎం శ్రీనివాసులు, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వంగూరు : వంగూరు మండలంలోని చాకలి గుడిసెలు గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కుమార్‌పూజిత ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో 18సంవత్సరాలు నిండిన వారికి విధిగా కంటిపరీక్షలు చేయాలని వైద్య సిబ్బందిని కోరారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మాపూర్ సర్పంచ్ అంజి, ఉపసర్పంచ్ సత్యనారాయణ, లాలూయాదవ్, డాక్టర్లు కవిత, సీహెచ్‌వో సుధాకర్, సూపర్వైజర్లు ప్రమోద్‌కుమార్, రోజమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, నాగార్జున, రూపేష్, లక్ష్మీదేవి, భాగ్యలక్ష్మి, వెంకటమ్మ, ఆశావర్కర్లు మహేశ్వరి, ఉమాదేవి, ధనమ్మ ప్రియాంక, స్వాతి తదితరులు ఉన్నారు.



తెలకపల్లిలో..



వంగూరులో..

విద్యతోనే సామాజిక అభివృద్ధి..

నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి మాధవి తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇంటర్మీడియట్ నోడల్ అధికారి జి. వెంకటరమణ మాట్లాడుతూ.. నేటి సమాజంలో విద్యతోనే అభివృద్ధిసాధ్యపడుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి అభ్యసించడంలో ప్రత్యేక శ్రద్ధలు తీసుకొని చదువుకోవాలన్నారు. విద్య ఉంటేనే నవ సమాజ ఉన్నతి సాధించవచ్చునని అన్నారు. ఈ నెల15 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్నట్లు తెలిపారు.కళాశాలలో నిర్వహించిన వివిధ ఆటలు, పోటీలలో గెలుపొందిన కళాశాల విద్యార్థులకు బహుమతి ప్రధానం అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో గురువారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ కారుడైనటువంటి చెరుకు సుధాకర్‌ను గత నాలుగు ఐదురోజుల కిందట చంపుతామని బెదిరించిన ప్రస్తుత ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక బీసీ నాయకులు ఎదుగుతుంటే ప్రజాదరణ వస్తుంటే చూసి ఓర్వలేకే దాడులకు దిగుతున్నారని, తమ బీసీ సామాజికవర్గ భాగస్వామ్యం లేకుండా ఏ రాజకీయపార్టీ రాజకీయ మనుగడ సాధించలేరన్నారు. ఆధునిక యుగంలో కూడా అగ్రకుల ఆధిపత్యం చెలాయించాలని చూస్తే చూస్తూ ఊరుకోవడానికి బీసీ సామాజిక వర్గం సిద్ధంగా లేదన్నారు. చెరుకు సుధాకర్ గౌడ్‌కు బెషరతుగా క్షమాపణ చెప్పి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభ మల్లేష్‌గౌడ్, జిల్లా కన్వీనర్ ఎం రవీందర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూలింటి వెంకటేశ్వర్లు, జిల్లా యువసేన అధ్యక్షుడు నేశ లక్ష్మయ్య, బీసీ సేన పట్టణ అధ్యక్షుడు కొత్త శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, తిరుపతయ్య, పబ్బతి శ్రీనివాసులు, నాయకులు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట

- డాక్టర్ కేతూరి వెంకటేష్

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి



కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి గట్టిపట్టు ఉందని, కాంగ్రెస్ పార్టీకి కొల్లాపూర్ నియోజక వర్గం కంచుకోట అని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కేతూరి వెంకటేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని దేవుని తిరుమలాపూర్‌లో కేతూరి వెంకటేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తలపెట్టిన హ త్‌సేహత్ జోడో కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ హ యాంలో జరిగిన గృహనిర్మాణం, భూ పంపిణీ వంటి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి ఎత్తివేస్తామని, 500కి వంట గ్యాస్‌ను అందిస్తామన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనకోసం పాటు పడు తుందని, ఈ రెండు పోవాలంటే కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలని అప్పుడే పేదలు బాగుపడతారని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బలిసిన వారిని ఇంకా బలిపిస్తుందని, రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం పథకాల పేరుతో మోసం చేస్తూ కు టుంబానికి మేలు చేసుకుంటుందే తప్ప పేదల గురించి ఆలోచించడం లేదని ఆయన దుయ్యబట్టారు. తాను రాహుల్ గాంధీ వెంబడి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు కార్యక్రమంలో పాదయాత్ర చేశానని అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ పవనాలు ఇస్తున్నాయని రాబోయే కాలంలో కాంగ్రెస్ కేంద్రంలోనూ రాష్ట్రం లో నూ ఏర్పడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫరీద్, సీనియర్ నాయకులు జంగయ్య ఆచారి, లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ నాయకులు సద్దాం, పర్వతాలు, పాపిరెడ్డి, నాగేంద్రం, శాలిస్వర్, రహీం, మల్లేష్, రమేష్, శంకర్, బక్కయ్య, విజయ్, శేషయ్య, కృష్ణయ్య తదితరు లు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలి

- జీసీవో సూర్య చైతన్య



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ప్రతి విద్యార్థి ఇష్టపడి, ఆత్మవిశ్వాసంతో చదవాలని అప్పుడు వారి ఆశయ సాధన నెరవేరుతుందని జీసీవో సూర్య చైతన్య అన్నారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విశ్వవిద్యాలయంలో గురువారం పదోతరగతి విద్యార్థినులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, జీసీవో కృష్ణచైతన్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీసీవో సూర్య చైతన్య , స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ఫలితాలు తేవాలని విద్యార్థులకు సూచించారు. సమాజానికి విద్యార్థులు మూల స్తంభాలని వారిలో ధైర్యాన్ని నింపే బాధ్యత తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఉంటుందని అప్పుడే విద్యార్థులు తాను అనుకున్న గమ్యాన్ని చేరుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్‌వో లత, ఉపాధ్యాయినీలు శ్రీలత, టి అరుణ, యాదమ్మ, రంగమ్మ, ఏ అరుణ, వీఎస్ పరిమళ, అనూష, మైత్రి, విమల, ఎండీ షర్మిదిబేగం పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



నవ తెలంగాణ- బిజినేపల్లి

మండలంలో పాలెం టీఎస్ఎంహెచ్ స్కూల్లో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాలెం బ్యాంక్ మేనేజర్ సందీప్ కిరణ్ ఆధ్వర్యంలో 30మంది స్కూల్ విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే రమాదేవి వంటి మహిళలను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత విద్య ఉద్యోగాలలో సమాన ప్రాతినిధ్య వంటి ఫలాలను అందుకోవాలని మంచి క్రమశిక్షణ అలవర్చుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు జాహ్నవి, రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు దయానందరావు తదితరులు పాల్గొన్నా

12న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

నవతెలంగాణ- కందనూలు

హైదరాబాదులోని ఆర్టిలరీ సెంటర్ గోల్కొండలో అథ్లెటిక్స్ స్టేడియంలో జరగబోయే 1) ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ అథెటిక్స్ చాంపియన్షిప్ తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ ఉమెన్ ఛాంపియన్షిప్ కొరకై జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపి కలు ఈ నెల 12న ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 6281468004,9866469054 సంప్ర దించాలన్నారు.

మిరప విత్తనంలో రకాలను ఎంచుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి రమేష్ కుమార్



నవతెలంగాణ- తాడూర్

మిరప పంట విత్తనాల ఎంపికలో వైరస్ తట్టుకునే రకాలను రైతులు ఎంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి రమేష్ కుమార్ అన్నారు. గురు వారం ఐతోల్‌లో శ్రీను అనే రైతు సాగుచేసిన మిరుప పంటను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులకి కలాష్ సీడ్స్ వారి కుబేర సీడ్స్ మిరప పంటని చూపించి దానిలో ఉన్న గునగణాలు గురించి రైతులకు సూచించారు. విత్తన ఎంపిక చాలా ముఖ్యమైనది విత్తనం ఎంపిక చేసినప్పుడు కచ్చితంగా వైరస్ తట్టుకునే రకాలు మరియు తెగుళ్ల తట్టుకునే రకాలు మాత్రమే ఎంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ విష్ణు, ఆనంద్‌రెడ్డి, పరందాములుగౌడ్, నారాయణ, బాలస్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడవద్దు.. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

- టీపీపీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ

ఏలాంటి ఆపద వచ్చిన అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని.. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడు పోలే గణేష్ గత మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలుకు సర్జరీ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న అతన్ని వారి స్వగృహంలో ఆయన కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుడుములతిరుపతిరెడ్డి, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరస్వామి, ఇప్పపాడు మాజీసర్పంచ్ వెంకటయ్య, రాధాకృష్ణ, వెంకటేష్, టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, జడ్చర్ల అసెంబ్లీ సెక్రటరీ దార బంగారయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు దయాకర్, తదితరులు పాల్గొన్నారు.



కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలి

ధరూర్ : జోగులంబ గద్వాల జిల్లాలోని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్నటువంటి వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లో రంగాలకు సంబంధించి పనిచేస్తున్నటువంటి కార్మికులకు కనీస వేతనాలను వెంటనే సవరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి , జిల్లా కార్యదర్శి వీవీ నరసింహలు డిమాండ్ చేశారు. గురువారం లేబర్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి ఏషియన్ మహేష్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలోని కోట్లాదిమంది కార్మికులకు కనీస వేతనాలు పీఎఫ్ ఈఎస్ఐ సామాజిక భద్రత ఉద్యోగ భద్రత అనేవి లేకుండా పోయాయన్నారు. గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలను తెలంగాణ ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని, దీని ఫలితంగా రాష్ట్రంలో కోట్లాదిమంది కార్మికులు వెట్టిచాకిరి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, బోనస్ తదితర అలవెన్సులు ఏవీ అమలు చేయడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీస వేతనం రూ.26 వేలు , ఉద్యోగ భద్రత, ప్రమాద ఆరోగ్య భీమా ,రిటర్మెంట్ పెన్షన్ కాంటాక్ట్ కార్మికులను పర్మనెంట్, బోనస్ గ్రాట్యువిటీ తదితర చట్టబద్ధ సౌకర్యం కల్పించాలన్నారు. అంతరాష్ట్ర 1979 వలస కార్మికుల చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడుల రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఘటన శంకర్ రాజు నర్సింలు మల్లేష్ శివకుమార్ రామకృష్ణ పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ పాదయాత్రను జయప్రదం చేయండి

• గోంగళ్ల రంజిత్ కుమార్

ధరూర్ : నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రను జయప్రదం చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గోంగళ్ల రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం జోగులాంబ గద్వాల నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో మార్చి 17 నుంచి నిర్వహించనున్న నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ మాట్లాడుతూ గ ద్వాల నియోజకవర్గంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావడమే ధ్యేయంగా,ప్రజలను సంఘటితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఓటుహక్కును దుర్వినియోగపరచకుండా చిత్తశుద్ధి గల నాయకత్వం కోసం వినియోగించుకుంటే అభివృద్ధి, సంక్షేమం జరుగుతాయని అన్నారు. చైతన్యం చేయడమే లక్ష్యంగా చేస్తున్న ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని మేధావులకు,విద్యార్థులకు, రైతులకు, మహిళలకు,కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న,మల్దకల్ మండలం ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్,జిల్లా నాయకులు రంగస్వామి, ధరూర్ మండల్ నాయకుడు పరుశురాముడు, ధరూర్ మండల ఉపాధ్యక్షుడు మునెప్ప,లక్ష్మన్న,గోపాల్, గుండన్న,భూపతి నాయుడు,చిన్న రాముడు, నేతన్న,దొడ్డన్న, తిరుమలేశ్ పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. గోంగళ్ల రంజిత్ కుమార్

గద్వాల నియోజకవర్గంలో బూరెడ్డిపల్లె, పావనంపల్లె మన్నాపురం, మార్లబీడు మాచర్ల, గట్టు, నందిన్నె పాతపాలెం, డ్యాగదొడ్డి గుడ్డెందొడ్డి, అమరవాయి, తాటి కుంట,నాగర్ దొడ్డి, అల్లంపూర్ నియోజకవర్గం లో ఏక్లాస్ పురం,అయిజ తిమ్మాజిపల్లి గ్రామాలలో జరిగిన వివిధ వివాహ కార్యక్రమాలకు గొంగళ్ళ రంజిత్ కుమార్ హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు కార్యదర్శి లవన్న,మల్దకల్ మండలం ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్, జిల్లా నాయకులు రంగస్వామి, ధరూర్ మండల నాయకులు పరుశురాముడు,ధరూర్ మండల ఉపాధ్యక్షుడు మునెప్ప,లక్ష్మన్న,గోపాల్, గుండన్న,చిన్న రాముడు, బూపతి నాయుడు, నేతన్న,దొడ్డన్న, తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని రాజకీయ సమాది చేద్దాం

గట్టు : మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జీ యర్ర మొని యాదగిరి అధ్వర్యంలో నడుస్తున్నా మాదిగల సంగ్రామ పాదయాత్రను 5వ రోజు జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రములోనీ బలిగేర గ్రామం నుంచి పాదయాత్రను ఎమ్మెస్పీ జాతీయ నాయకులు కొంకల బీమన్న మాదిగ. ఎమ్మెస్పీ గద్వాల జిల్లా ఇంచార్జీ బజ రాజు మాదిగ గురువారం ప్రారంభించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి మాదిగ... ఉపకులాల ను మోసం చేసిన బీజేపీ ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకోవడానికి ఏప్రిల్ 3నబీజేపీ రాష్ట్ర కార్యాలయం ముట్టడి, 4 న రాష్ట్ర రాజధాని ముట్టడి కార్యక్రమాలు జయప్రదం చేయుటకు మాదిగల సంగ్రామ పాదయాత్ర చేపడుతున్నామని పేర్కొన్నారు.భవిషత్‌లో ఉమ్మడి రాష్ట్రాలలో బీజేపీనీ రాజకీయ సమాధి చేస్తాం అన్నారు. ఈ సంగ్రామ పాదయాత్రలో ఎమ్మార్పీఎస్ మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్ తుప్పుడు రాజు మాదిగ. .. ఎమ్మఆర్పీస్ ఎం ఎస్ పీ రాష్ట్రనాయకులు డీకే సుందర్ రాజు మాదిగ. బల్గెర ముక్కెరన్న మాదిగ.గట్టు ఎసన్న మాదిగ. కృష్ణా కాంత్,కలమూరి కురుమయ్య అనిల్. ఐజాక్. శ్రీను . ప్రాంచిస్. కుర్మయ్య. సువర్షన్. సమేలు. ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అండగా వీజేఆర్

మాగనూర్ : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వీజేఆర్ ఫౌండే షన్ అండగా ఉంటుందని మక్తల్ బీఆర్ఎస్ నేత, వీజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి అన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇంటర్మీడియట్, పదో తరగతి విద్యార్థులకు రూ. 10,50,000లతో 15000 ఎగ్జామ్ ప్యాడ్స్ , పెన్నులు పంపిణీలో భాగంగా గురువారం మాగనూరు, గుడేబల్లూర్, ముడుమాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో విద్యార్థిని,విద్యార్థులకు, ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వర్కటం మాట్లాడుతూ గత సంవత్సరం 10వేల ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశామన్నారు. ఇటీవలే పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ బుక్స్ పంపిణీ పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి వివిధ ప్రభుత్వ రంగాలలో ఉద్యోగాలు సంపాదించి కన్న తల్లిదండ్రులకు, పాఠాలు బోధించిన గురువులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ బృందం వర్కటంని అభినందించారు. ఈకార్యక్రమంలో మాగనూర్ గుడెబల్లూర్ ప్రధానో పాధ్యాయులునర్సింలు, రాజేశ్వర్, ఉపాధ్యాయులు రామ్మోహన్, శ్రీనివాస రావు, శంకర్, అర్జున్,స్వరూప, కళ్యాణి ,విజయలక్ష్మి భాగ్యమ్మ ,రవి, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మరికల్ : మండలకేంద్రంలోని శ్రీవెంకట సాయి స్కూల్ గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్గగా కుమార్ నాయక్, డీ ఈ ఓ గా నందిని ,ఎంఈఓ గా చైతన్య , ఎంఈఓ గా చైతన్య ప్రిన్సిపాల్ మానస, ఉపాధ్యాయులుగా శ్రీత, చైతన్య జీవిత, అర్జున్, కరుణ్, శివకుమార్, శివ కళ్యాణి, వెంకటేష్ రామరాయుడు, నవీన్, దినేష్, ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కే చిన్నారెడ్డి, ప్రధానోపాధ్యాయులు పరంజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

జాతరలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు

మాగనూర్: నారాయణ పేట జిల్లా మాగనూర్ మండలం నేరడగంలో పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠం నేరడగంలో సిద్ధలింగేశ్వం స్వామి వారి జాతర సందర్భంగా గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠం దగ్గర ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి డాక్టర్ రాఘవేంద్రారెడ్డి మాట్లాడారు. ఈ బ్రహ్మోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా రాత్రి నాటక ప్రదర్శన ఉంటుందని, భక్తులకు అందుబాటులో ఉండాలన్నారు. భక్త లకు ఎలాంటి లోటుపాటు కలగకుండాచూడాలని సూచించారు. కార్యక్రమంలో మఠం పీఠాధిపతులు శ్రీ పంచమ సిద్ధలింగ స్వామి, గ్రామ సర్పంచ్ సి.అశోక్ గౌడ్, డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి, స్టాఫ్ నర్స్ రేణుక, అజయ్, ఆశావర్కలు శాంతమ్మ పారిజాత, వైద్య బృందం పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గోవా మద్యం సీజ్

కృష్ణ : అక్రమంగా గోవా నుంచి హైదరాబాదుకు తరలిస్తున్న మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు. గురువారం మండలంలోని రాష్ట్ర సరిహద్దు ఎక్సైజ్ చెక్ పోస్ట్ వద్ద ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ పోలీసులు , ఎక్సైజ్ చెక్ పోస్ట్ పోలీసులు రాష్ట్రంలోకి అక్రమంగా మద్యం రాకుండా నివారించేందుకు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా గోవా నుంచి హైదరాబాదుకు తరలిస్తున్న 27 సీసాల అక్రమమాద్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. అట్టి వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపిస్తున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ సీఐ రంగనాథ్ రెడ్డి, సీఐ కవిత తెలిపారు. ఈ దాడిలో ఎక్సైజ్ సిబ్బంది మల్లన్న గౌడ, సయ్యద్ భాష, శ్రీనివాసులు మరియు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది ఉన్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలి : ఎస్ఐ



నారాయణపేట టౌన్ : ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ట్రైనింగ్ సెంటర్లో జిల్లా పోలీసు అధికారులకు కమ్యూనిటీ పోలీసింగ్ వర్టికల్ ఇంచార్జ్ ఎస్ఐ రాములు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాములు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ ఇన్చార్జి ఏఎస్ఐలు పోలీస్ కానిస్టేబుల్స్ పట్టణాలలో గ్రామాలలోని ప్రజలకు కమ్యూనిటీ విభాగాలతో మొదలగు వారికి సమాజంలో జరుగుతున్న పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న సందర్భంగా ప్రజలలో చైతన్యం రావడానికి సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండటం వల్ల చాలావరకు సైబర్ నేరాలు నివారించ వచ్చునని తెలిపారు. సైబర్ నేరాల పట్ల మోసపోయిన వారు టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్లోని కమ్యూనిటీ పోలీసింగ్ ఇంచార్జ్ పోలీస్ అధికారులు, ఐటీ కోర్ టీం తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

• కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవతెలంగణ ధరూర్

ఈ నెల 15 నుంచి ఇంటర్మీడియట్ , ఏప్రిల్ 3 నుంచి ప్రారంభమయ్యే పదోతరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. గురు వారం కలెక్టరేట్ సమావేశం హాలులో ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో పరీక్షలు ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పరీక్షల నిర్వహ ణ సజావుగా జరిగేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.ముందుగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పై సమీక్షిస్తూ, మార్చి 15 నుంచి ఏప్రిల్ 1 వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరిగే పరీక్షలకు జిల్లాలో 9,228 మంది విద్యార్థులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఇందులో మొదటి సంవత్సరంలో 4151 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 5077 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఇందుకోసం 13 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తూ ప్రతి కేంద్రంలో సీసీ.కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, 13 చీఫ్ సూపరింటెండెంట్లు , 13శాఖ అధికారులతో పాటు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, 1 టీం సిట్టింగ్ స్క్వాడ్, 7 కస్టడీయన్ టీంలు ఏర్పాటు చేశామని వీరు పరీక్షల నిర్వహ ణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారన్నారు. ప్రశ్న పత్రాల స్టోరే జికి 6పాయింట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఏప్రిల్ 3 నుంచి 13 వ తేదీ వరకు ఉదయం 9 .30 గంట ల నుంచి మధ్యాన్నం 12. 30 గంటల వరకు జరుగు పదవ తరగతి పరీక్షలకు 7370 మంది విద్యార్థులు హాజరు కాను న్నట్లు వివరించారు. 40 సెంటర్లు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రశ్న పత్రాల స్టోరేజికి 9 పాయిం ట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. సి.సి.కెమెరాల నిఘాలో నిర్వహించు ఇట్టి పరీక్షలకు 2 ఫ్లైయింగ్ బృం దాలు, 40 సిటింగ్ స్క్వాడ్ , 12 కస్టోడియన్ బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.పరీక్షలు పకడ్బందీగా నిర్వహిం చుటకు పోలీస్ శాఖ ప్రశ్న ప్రత్రాల స్టోరేజి, తరలింపులో , పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, తాహసీల్దార్లు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని సూచించారు. పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, వైద్య అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం ఉండకుండా చూడాలని విద్యుత్ శాఖాధికారులను ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవా బు పత్రాలను రిసీవ్ చేసుకోనీ స్పీడ్ పోస్ట్ ద్వారా పంపాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో మంచినీరు, ఫ్యాన్స్ , టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసు కోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు ఎలక్ట్రా నిక్ గాడ్జెస్ వంటివి తీసుకురాకుండా తనిఖీ చేసి సమీపంలోని కలెక్టింగ్ పాయింట్ లో డిపాజిట్ చేయాలనీ, తమ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి ఎప్పటి కప్పుడు మానిటరింగ్ చేయాలని డీఈఓ, ఇంట ర్మీడియట్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్‌డీ ఓ రాములు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, , డీఈఓ సిరాజుద్దీన్ విద్యుత్ శక అధికారి , జిల్లా రవాణాధికారి పురుషోత్తం రెడ్డి, , డాక్టర్ శశికళ , పోలీసు, పోస్టల్, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల విజయవంతానికి కృషి చేయాలి : కలెక్టర్



ధరూర్ : ఈనెల 13న జరిగే మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ శాసనమండలి ఎన్నికలను విజయవంతం చేసేందుకు ఎన్నికల అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎన్నికల అధికారులకు ఆదేశించారు. గురువారం జిల్లా కల్లెక్టరేట్ సమావేశ హాలు లో టిచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులపై అవగాహన బ్యాలెట్ పత్రాలు, సామగ్రి చేరవేత కార్యక్రమం పై సమీక్ష నిర్వహించి నోడల్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ ఆఫీసర్లు పోలింగ్ మెటీరియల్ అందజేయాలన్నారు. జిల్లాకు 30 బ్యాలెట్ బాక్సులు వచ్చాయని, ఆయా రోట్లలో ఆర్టీసీ మినీ బస్సులు 5 కేటాయించడం జరిగిందన్నారు. వెహికల్ నెంబర్లతో ప్రొసీడింగ్స్ ఇవ్వాలని, రూట్ల వారీగా సీటింగ్ కెపాసిటీని బట్టి పోలింగ్ సిబ్బందిని పోలింగ్ మెటీరియల్ తో పోలింగ్ కేంద్రాలలో ఇస్తూ మళ్లీ పోలింగ్ అయిపోయాక సాయంత్రం తిరిగి బ్యాలెట్ బాక్స్ లు, సిబ్బందిని అదే బస్సులలో తరలించాలన్నారు. ఎన్నికల సామగ్రిని డీఏఓ ఆధ్వర్యంలో మెటీరియల్ అన్ని కలిపి అందజేయాలన్నారు.ఇందుకుగాను తగిన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ కొరకు తగు చర్యలు తీసుకోవాలని ,మైక్రో అబ్జర్వ్ లకు అవగాహన కల్పించాలన్నారు. మెడికల్ టీంలు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. రూట్ల వారీగా పోలీసు బందోబస్తుకు సంబంధించిన నివేదిక అందజేయాలన్నారు. బస్సులుఎక్కడ కూడా ఆగకుండా ముందే డీజిల్ పోసుకుని రోడ్లలో ఎన్నికల సామగ్రి సేకరించి ఎక్కడ బస్సు నిలపకుండా హైదరాబాద్ వెళ్లాల్సి ఉంటుందని అధికారులకు ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఆయా పోలింగ్ స్టేషన్ పరిధిలో బార్ వైన్ షాపులు మూసి ఉంచాలని ఆదేశించారు. జిల్లా లో ఐదు రూట్లలో గద్వాల దరుర్ గట్టు, ఐజ మల్దకల్, వడ్డేపల్లి ఇటిక్యాల మానవపాడు, ఉండవల్లి అలంపూర్ రూట్ల వారిగా బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్ డీఓ రాములు, సుపరింటెండెంట్ వరలక్ష్మి ,ధరణి, నరేష్, జిల్లా నోడల్ అ అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలి

జోగులంబ గద్వాల్ జిల్లాలో రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ అంబర్ టౌన్ షిప్ ప్లాట్ లను వేలంలో పాల్గొన్న లబ్ధిదారులు పెండింగ్ బకాయిలు చెల్లించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురు వారం కల్లెక్టరేట్ సమావేశం హాలులో ఏర్పాటు చేసిన రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్ ల లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లా డుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం లోని అంబర్ టౌన్ షిప్, నది అగ్రహారము రోడ్, అలుఫ్లెక్స్ గ్లాస్ కంపెనీ పక్కన ఇంతకు ముందువేలంలో పాల్గొన్న లబ్ధిదారులు మొదటి విడుత, రెండో విడుత అమౌంట్ చెల్లించడంజరిగిందని, మిగతావి పెండింగ్‌లోని వాయిదాలకు సంబంధించి అమౌంట్ కూడా చెల్లించాలని కోరారు. రాజీవ్ స్వగృహ ప్లాట్ లు యాక్షన్ ప్లాన్ ప్రకారం అమ్మడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడ కుడా ఎలాంటి సమస్యలు లేని ఓపెన్ ప్లాట్ లను ప్రజలకు అందుబాటులో ఉన్న ధరలో ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు, మొదటి ఫేస్ లో వేలం అయి న ప్లాట్ల అభివృది కోసం 3.3 కోట్లు విడుదల అయ్యాయని, 202 ప్లాట్లలో ఇంటర్నల్ సీసీ రోడ్లు ,డ్రైనేజీలు , ఎలక్ట్రిసిటీ, అప్రోచ్ రోడ్డు పనులు పూర్తి అవుతాయని,వీది లైట్ల కోసం కరెంట్ పోల్స్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. లె అవుట్ అప్రూవల్ కోసం సమస్య ఉందని లబ్ధిదారులు తెలుపగా లె అవుట్ పర్మిషన్ మున్సిపల్ పరిదిలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎటువంటి సమస్య లేకుండా ఫైనల్ లె అవుట్ ఏ విదంగా చేస్తామనేది చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ , ఆర్ డీ ఓ రాములు , సుపరింటెండెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులపై సమీక్ష : డీఎస్పీ



మరికల్ : మండల కేంద్రంలో మరికల్ సర్కిల్ ఆఫీస్ పరిధి లోని పోలీసు అధికారులకు డీ.ఎస్.పీ కె. సత్యనారాయణ మరికల్ సర్కిల్ ఆఫీస్ లో పెండింగ్ కేసులపై గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసులపై సీఐనీ, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలి ఏ ఏ అంశాలు క్రోడీకరించాలి తదితర అంశాలపై వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలన్నారు. కేసుల్లో శిక్షల శాతం పెంచాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలని సూచించారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని పేర్కొన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. ఆత్మహత్యల కేసులలో అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా ఛేదించాలన్నారు. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్, విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి తరచుగా శిక్షణ తరగతులు నిర్వహించి వారి యొక్క పనితనాన్ని మరింత మెరుగుపరచాలని సూచించారు. కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధనచేసి ఫైనల్ చేయాలన్నారు. రాత్రిపెట్రోలింగ్ అధికా రులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణపై గ్రామాలు, పట్టణాలలో పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రోయాక్టివ్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాబోయే ఎలక్షన్స్ దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.ఎలాంటి గొడవలు లేకుండా తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలతో మమేకం అవుతూ విధులు నిర్వర్తించాలని తెలిపారు.ఈ సమావేశంలో సీఐ. శ్రీకాంత్ రెడ్డి, మూడు మండలాల ఎస్సైలు, అశోక్ బాబు, విక్రమ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్వో వాటర్ ప్లాంట్ అందజేత

మాగనూర్ : మాగనూరు మండలం ఉజ్జెల్లి గ్రామంలో ఎంతో విలువైన నీటి వసతి సౌకర్యాలను రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఉజ్జెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహృదయంతో తన స్వంత డబ్బుతో రూ.70,000 వేల విలువైన ఆర్వో వాటర్ ప్లాంటును విరాళంగా సహాయకారి (దాత) బిల్డర్ తాయప్ప గురువారం అందించారు. ఆర్వో ప్లాంట్ ఓపెనింగ్ కార్యక్రమాన్ని బిల్డర్ చేతుల మీదుగా రుబ్బెన కట్ చేసి ప్రారంభించారు. తమ పాఠశాల విద్యార్థులకు నీటి వసతి కలిగించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిబాబు, ఎస్ఎంసీ చైర్మన్ నర్సింగప్ప కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసీ చైర్మన్ నర్సింగప్ప లు బిల్డర్ తాయప్పను శాలువాతో సన్మానించారు. వాటర్ ప్లాంట్ దాత మాట్లాడుతూ మన ఉజ్జలి గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో మా పిల్లలకు చదువుపరంగా ఎవరికి ఇబ్బంది కలగకుండా నేను చూసుకుంటాను అని చెప్పారు. ఆర్వో ప్లాంట్ దాత బిల్డర్ తాయప్ప , గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ ఉప సర్పంచ్ స్వప్న, జెడ్పీటీసీ వెంకటయ్య ,ఎంపీటీసీ ఎల్లారెడ్డి , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య , ఎస్ఎంసీ చైర్మన్ నర్సింగప్ప, ఉజ్జెళ్ళి పాఠశాల ఉపాధ్యాయులు సాయిబాబు, మహేష్ కుమార్ , రామకృష్ణ, భవ్యశ్రీ , మాజీ సర్పంచి రాజు, అంబేద్కర్ యువజన నాయకులు సుతరి రవి,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొబ్బిలి వెంకటేష్ ,బిజెపి లీడర్ కనకరాజు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల యూనిట్ల పంపిణీ

కృష్ణ : పెరటి కోళ్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు యూనిట్లను పంపి ణీ చేశారు. గురువారం పెరటి కోళ్లను లబ్ధిదారులకు పశుసంవర్ధక శాఖ ఆధ్వ ర్యంలో పంపిణీ చేశారు, తంగడిగి, గుడెబల్లూర్ గ్రామాల నుంచి దరఖాస్తు చేసుకున్న ఐదు యూనిట్లకు సంబంధించి ఒక్కో యూనిట్‌కు 600 డీడీ తో 25 పెరటి కోళ్లను పశుసంవర్ధక శాఖ సిబ్బంది లింగన్న పంపిణీ చేశారు. పెరటి కోళ్లకు సంబంధించి పెంచుకోవాలనుకున్న వారు పశుసంవర్ధక శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.

వివాహ వేడుకలలో .. ఎమ్మెల్యే సతీమణి

ధరూర్ : గద్వాల టౌన్ , గద్వాల మండలం, మల్దకల్ మండలం, ధరూర్ మండలంంలోని వివిధ గ్రామాలలోని వివాహ వేడుకలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గద్వాల పట్టణంలో బీరెల్లి రోడ్ సమీపంలో ధరూర్ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి సోదరుడి నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే సతీమణి హాజరయ్యారు.కార్యక్రమంలో మండలాల నాయకులు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, గ్రావపెద్దలు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

అయిజ : పట్టణ కేంద్రంలోని తొమ్మిదో వార్డులో అయిజ పురపాలక వైస్‌చైర్మన్ మాల నరసింహులు ఆధ్వర్యంలో మాల పేట కాలనీ కమ్యూనిటీ హాల్‌లో గురువారం రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్‌చైర్మన్ మాట్లాడుతూ పకడ్బందీగా రెండో విడత ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న అన్ని శిబిరాలకు ప్రజలు తరలివచ్చి, నేత్ర పరీక్షలు చేయించుకుంటున్నారన్నారు. అనంతరం ప్రజలు వైద్య బృందాలతో కంటి పరీక్షలు చేయిస్తున్నారు. ఈ పరీక్షల్లో అవసరమైన వారికి వైద్యులు కంటి అద్దాలు అందజేస్తూ, అదేవిధంగా ఆపరేషన్ల కోసం రెఫర్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్నకి పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ రాజేష్, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ ఎండీ మైబు, డాక్టర్ విష్ణు, కౌన్సిలర్లు పూజారి వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు చాకలి హుస్సేన్, నేష వెంకటేష్, ఎండీ ఖాజా,పూడూర్ హెూటల్ నర్సింహులు, మాల వీరేష్, సూపర్ వైజర్ భీమమ్మ, భాగ్యమ్మ, ఆది లక్ష్మి, పాల్గొన్నారు.

గుర్రం చెన్న కేశవరెడ్డిని గెలిపించండి

నారాయణపేట టౌన్ : ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పీఆర్టీయూ టీఎస్ పేట బృందం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలను సందర్శించి అధ్యాపకులకు గుర్రం చెన్న కేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని పీఆర్టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. జనార్దన్‌రెడ్డి , జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి అధ్యాపకులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అధ్యాపకుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక సంఘం పీఆర్టీయూటీఎస్ అని అన్నారు. సంఘం సాధించిన విజయాలను గమనించి సంఘం బలపరిచిన అభ్యర్థి గుర్రం చెన్న కేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా నాయకులు నారాయణ గౌడ్, ఎగే మల్లేశం, ప్రభుత్వ డిగ్రీ సీఎస్ఆర్ ప్రిన్సిపాల్ జీ. రంగారెడ్డి, లెక్చరర్లు నారాయణ గౌడ్, మహమ్మద్ జానీ, భాస్కర్ రెడ్డి, పేట మండల అధ్యక్షులు రఘువీర్, మండల ప్రధాన కార్యదర్శి మొలగన్ జనార్ధన్, ఉట్కూరు మండల అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మాగనూర్ : మాగనూరు మండల పోలీస్ స్టేషన్ పరిధిలో గల తెల్లవారుజామున దాదాపు 5 గంటల ప్రాంతంలో మాగనూరు పెద్దవాగు నుంచి కొత్తపల్లి గ్రామానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను మాగనూరు గ్రామ శివారులోని కొత్తపల్లి రైల్వే బ్రిడ్జి సమీపంలో మాగనూరు పోలీసులు పట్టుకున్నట్లు ఎస్ఐ నరేందర్ తెలిపారు. అట్టి ట్రాక్టర్‌కు డ్రైవర్ తన పేరు బొంబాయి మహేష్ ,బొంబాయి రవి, మాగనూరు గ్రామం అని తెలుపుతు ట్రాక్టర్ కి డ్రైవర్, ఓనర్ తానేనని తెలిపాడు. ఇసుక రవాణా చేయుటకు అనుమతి పత్రాలు చూపించమని కోరగా ఎలాంటి అనుమతి పత్రాలు చూపించకపోవడంతో అనుమతి పత్రాలు లేకుండా రోజు ఇసుక వ్యాపారం చేయబోతున్నారని, ఇట్టి ట్రాక్టర్ ను మాగనూరు పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వర్ధంతి సభను జయప్రదం చేయండి : సీపీఐ

ధరూర్ : సుదీర్ఘ కాలం సీపీఐఎంఎల్ ప్రజాపంథ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి అమరుడైన " రవన్న అలియాస్ రాయల సుభాష్ చంద్రబోస్ , మార్చి 10వ తేదీన హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే 7వ వర్ధంతి సదస్సు సభను జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా గద్వాల డివిజన్ నాయకుడు హాలీమ్ పాషా కోరారు. గురువారం సీపీ ఐ (ఎంఎల్) ప్రజా పంథా గద్వాల్ జిల్లా పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన ఈ సంధర్భంగా సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా గద్వాల డివిజన్ నాయకుడు మాట్లాడారు. కామ్రేడ్ రవన్న వర్ధంతి సభ సందర్భంగా, ఫాసిస్టు విధానాలపై, మేధావులు చే ఉపన్యాసాలు ఉంటా యని కాబట్టి ప్రజలు, మేధావులు, జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయ కులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వర్ధంతి సభను విజయవంతం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు జమ్మిచేడు కార్తీక్, హరీష్, గంజిపేట కోళ్ల అంజి, నరసింహ, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

ఏవీఎన్ రెడ్డిని గెలిపించాలి : జిల్లా ప్రధాన కార్యదర్శి

నారాయణపేట టౌన్: హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్ నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బలపరిచిన అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి ని గెలిపిస్తే ఉపాధ్యాయుల తరపున శాసన మండలి లో ప్రశ్నిచే గొంతుక అవుతాడని తపస్ నారాయణ పేట జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ మండల శాఖ అధ్యక్షులు రవీందర్ ఆధ్వర్యంలో స్థానిక ఏ ఆర్ ఎం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగార్జున,మహిళా కన్వీనర్ శిరీష, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున రెడ్డి, సురేష్ , మక్తల్ మండల గౌరవ అధ్యక్షులు భీమ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాకేష్ మాగనూరు మండలం గౌరవాధ్యక్షులు నరసింహ, అధ్యక్షులు రామ్మోహన్ మరియు తపస్ మండల బాధ్యులు నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, జగదీష్, నరేష్ ,సురేష్, రామాంజనేయులు ,విష్ణు మహిళా ఉపాధ్యాయినిలు అనురాధ, విజయ శ్రీ, రేణుక, కృష్ణవేణి ,సుభాషిని, శ్వేతా, శ్రీలత,పద్మ, శ్రీవాణి, స్వప్న పాల్గొన్నారు.